# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

## 'ధరణి'తో రైతుల బెంగ తీరింది..



జనగామ చౌరస్తా, నవంబర్ 24 : వారసత్వంగా మా తాతల నుంచి సంక్రమించిన భూమిని 'ధరణి' సహాయంతో పాలివాండ్లం దరం కలిసి ఎలాంటి గొడవలు లేకుండా అందరికీ సమానంగా పంచుకున్నం. మధ్యవర్తుల జోక్యం లేకుండా, అవినీతికి తావివ్వకుండా మా పని పూర్తిచేసుకున్నం. ఇవాళ ఎవరి భూమిలో వాళ్లం ఉన్నంతలో సాగు చేసుకుంటూ బతుకుతున్నం. గతంలో వారసత్వంగా మాకు రావాల్సిన భూమి వస్తుందో, రాదోననే రంది ఉండేది. 'ధరణి' రాకతో మా బెంగ తీరింది. ఇప్పుడు భూమికి సంబంధించిన కొత్త పాస్ పుస్తకం వచ్చింది. రైతు బంధు కూడా వస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం తీసుకొచ్చి ధరణి పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతున్నది. కొద్ది సమయంలోనే తహసీల్దార్ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్ జరగుతున్నది. ఇది రైతులకు ఉపయోగంగా ఉంది.

–మచ్చ కుమార్, యువరైతు, యశ్వంతాపూర్

## భూముల విషయంలో 'ధరణి' బాగుంది



జనగామ రూరల్, నవంబర్ 24: కాంగ్రెసోళ్లు భూముల విషయంలో మునుపటి లెక్కనే చేస్తామంటున్నారు. గట్లయితే రైతులకు మళ్లీ గోస తప్పదు. రైతులు జర ఆలోచించాలె. భూముల విషయంలో ధరణి మంచిది. పదేళ్ల కింద రైతుల భూముల గుట్టు మొత్తం పట్వారీలు, వీఆర్‌వోల దగ్గరే ఉండేది. కోడి అడిగితే ఇయ్యకుంటే కూడా భూరికార్డుల్లో పేరు మార్చేటోళ్లు. డబ్బులిస్తే ఒకరి భూమిని ఇంకొకరికి రాస్తుండే. గిసోంటి లెక్కలన్నీ పట్వారీలు చేసేటోళ్లు. కానీ కేసీఆర్ సారు సీఎం ఆయ్యాక ధరణి తీసుకువచ్చిండు. ధరణితో పైసలు తక్కువైనయ్. జాగ ఇప్పుడు పట్టేదార్లు పోయి బొటనవేలు పెట్టనిదే భూమి ఎవ్వరి పేరుమీదకు మారదు. మాయ మాటలు చెప్పే కాంగ్రెసోళ్లకు మాటలు నమ్మితే మళ్లీ భూముల విషయంలో గోస పడకతప్పుదు.

**కాంగ్రెస్ నాయకులను నమ్మొద్దు..**

రైతులు పంటలు పండించాలంటే మూడు గంటల కరెంట్ అసలు సరిపోదు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది. వ్యవసాయానికి నిరంతరం ఉచిత విద్యుత్ ఇస్తుండడంతోనే మేము ఏటా రెండు పంటలు పండిస్తున్నం. వరి సాగు కూడా మా గ్రామంలో పెద్ద ఎత్తున్న పెరిగింది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ నాయకులు 3 గంటల కరెంట్ వ్యవసాయానికి సరిపోతుందనడం సరి కాదు. వాళ్లకు ఓట్లేస్తే రైతులు మోసపోతరు. కాబట్టి వాస్తవాలను అందరూ గమనించాలి. ముఖ్యమంగా ఎనుకటి కాలంలో ఊళ్లలో పటేల్ పట్వారీల వ్యవస్థ ఉండేది. అప్పుడు రైతులను ఆగం చేసిండ్లు ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు కూడా అవగాహన లేకుండా మాట్లాడుతున్నరు. ఈ ఎన్నికల్లో అందరూ సీఎం కేసీఆర్ సార్‌నే గెలిపిస్తరు.

–బీదని రవీందర్, రైతు, సిద్దెంకి




## వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోదు..

పాలకుర్తి రూరల్, నవంబర్ 24 : మూడు గంటల కరెంటా.. 10హెచ్‌పీ మోటరా.. ఇగ వ్యవసాయం చేసినట్టే.. కాంగ్రెస్‌ను నమ్మితే వ్యవసాయం ఆగమైతది. 10హెచ్‌పీ మోటర్లను నడుపాలంటే రైతులకు ఉరి తప్పదు. వీటితో బోర్లలో నీళ్లు ఉండవు. పైపులు పగులుతాయి. కొత్త కరెంట్ తీసుకోవాలి. మోటర్ కొనడానికి డబ్బులు ఖర్చవుతయి. కరెంట్ ట్రిప్ అయితది. లోడ్ పడి మోటర్లు కాలుతయి. ట్రాన్స్‌ఫార్మర్లు కూడా కాలిపోతయి. పంటలు ఎండిపోతయి. రైతులు అప్పుల పాలు అవడం తప్ప మిగిలేది ఏమీ లేదు. కాంగ్రెసోళ్లకు ఎద్దూ ఎవుసం లేదు. వ్యవసాయం గురించి తెల్వదని అనుకుంటున్నా. 24 గంటల కరెంట్ ఇస్తేనే పంటలు బాగా పండుతున్నాయి. కేసీఆర్ సార్ కరెంట్ మంచిగనే ఇస్తుండు. దీంతో మూడు పంటలు పండించుకుంటున్నాం. ఆనాడు కాంగ్రెస్ పాలనలో ఆరు గంటల కరెంట్‌తో అరిగొస పడ్డాం. నాడు దండుగ అనుకున్న వ్యవసాయం నేడు పండుగలా మారింది. సీఎం కేసీఆర్ పుణ్యానా నిరంతరం ఇస్తుండడంతో పంటలకు నీళ్లు పుష్కలంగా పారుతున్నాయి. సీఎం కేసీఆర్‌కు రైతాంగం రుణపడి ఉంటది.

–వేల్పుల దామోదర్, రైతు, దర్దేపల్లి


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**FLATS FOR SALE**



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832

NTW-321472

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565


## ఆగం చేయాలని చూస్తున్న కాంగ్రెస్..



దేవరుప్పుల, నవంబర్ 24: కాంగ్రెస్ పార్టీ వస్తే ధరణి తీసేస్తమని అంటుండ్రు. అదే జరిగితే భూములన్నీ ఆగమాగం అవుతయ్. దళారుల రాజ్యం వస్తది. రైతులు వ్యవసాయం పనులు వదిలి పెట్టి తహసీల్ ఆఫీసు చుట్టూ తిరుగలేక ఆగమైతరు. ధరణి లేక ముందు పట్టేదారు ఒకడు. కాస్తుల మరొకరు ఉండేది. పట్టేదారుకు తెల్వకుండనే కాస్తుదారుపేర పట్టా మారేది. ఇదంతా పట్వారులు తెల్వకుంట చేసేది. పరిస్థితి ఇప్పుడు అలా లేదు. రైతులు దర్జాగా బతుకుతున్నరు. భూములు మాయమైతయన్న భయం లేదు. మన వేలు ముద్రుంటనే మనం అమ్మితెనే భూములు మారుతయ్. మరి ధరణి తీసేస్తె మళ్ల గందరగోళమే కదా. కాంగ్రెస్ నాయకులకు రైతులకు మంచి చేయడం తెల్వదు. చెడగొట్టుడు తెలుసు. రైతులూ తస్మాత్ జాగ్రత్త, కాంగ్రెస్‌కు ఓటేస్తె ధరణి పోతది. రైతు బంధు పోతది. కరెంటు రాదు. గుడ్డి దీపాలే గతి

–చంద్రగిరి కొమురయ్య, రైతు, పెదమడూరు

## ధరణితోనే రైతులకు ధైర్యం ..



పాలకుర్తి నవంబర్ 24 : ధరణి తెచ్చిన తర్వాత రైతులకు మరింత ధైర్యం లభించింది. అన్నింటికీ పరిష్కారం దొరికింది. భూములకు భద్రత ఉంది. గతంలో రిజిస్ట్రేషన్ కావాలంటే కొడకండ్లకు పోయేటోళ్లం. పొద్దున పోతే వచ్చే వరకు రాత్రి అయ్యేది. ఇప్పుడు మండలాఫీసులోనే రిజిస్టేషన్ అయిపోతున్నది. వెంటనే పట్టా బుక్కు చేతికి ఇస్తున్నరు. ధరణిని తీసేస్తే మళ్లీ దోపిడీకి గురవుతాం. పటేల్ పట్వారీ వ్యవస్థ మళ్లీ రాజ్యమేలుతుంది. ఒకరిపేరు మీద ఉన్న భూమి ఇంకొకరి పేరుమీదికి సులువుగా మారిపోతుంది. రైతులను ముప్పు తిప్పలు పెడుతరు. భూ సమస్యలపై అధికారులను కలిస్తే వేలకు వేలు ముడుపులు తీసుకునేటోళ్లు. పనిమాత్రం నెలల తరబడి తిరిగిన చెయ్యకపోదురు. సీఎం కేసీఆర్ సార్ రైతుల కోసం ధరణి పోర్టల్ తెచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే మళ్లీ ఎన్నుకుందాం.

–ముస్కు చంద్రయ్య, రైతు హాట్యతండా, మల్లంపల్లి

## కరంటుపై కాంగ్రెసోళ్లకు తెలువదు..



బచ్చన్నపేట, నవంబర్ 24 : కాంగ్రెసోళ్లవి అవగాహన లేని మాటలు. 10 హెచ్‌పీ మోటర్లతో వ్యవసాయం సాధ్యమేనా.. ఆ మోటర్లు వాడితే ఎంత కరెంటు కాలుతదో వాళ్లకు తెల్వదు. పాత బోరు మోటర్లు తీసేసి కొత్తవి వేయాలా. పైపులు ఉంటాయా.. మోటర్ కెపాసిటీకి. ఎక్కడికక్కడికి పగిలిపోతయ్. పొలాలు ఎండిపోతయ్. కాంగ్రెస్ నేత రేవంత్‌కు ఎవుసం గురించి ఏం తెలుసు. కనీసం కరెంటు గురించి అవగాహన లేదు. ఆయన రాష్ట్రానికి సీఎం అయితడట విడ్డూరంగా ఉంది. మూడు గంటల కరెంటుతో ఒక్క మడి పారుతదా. వాళ్ల మాటలు నమ్మితే మనల్ని నట్టేట ముంచుతరు. ఎట్టి పరిస్థితిల్లో నమ్మేది లేదు.. కేసీఆర్ సార్‌తోనే 24 గంటల కరెంటు. నిండుగా సాగునీళ్లు, పంటలకు పెట్టుబడి, రైతుబీమా, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాడు. కారుగుర్తునే గెలిపిస్తం.

–పిట్టల శివకుమార్. రైతు, కొన్నె

## ధరణి ఎత్తేస్తే పైరవీకారులదే రాజ్యం.



బచ్చన్నపేట, నవంబర్ 24 :ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటున్న కాంగ్రెస్‌పై అన్నదాతలు మండిపడుతున్నరు. మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థ వొస్తే రైతులు ఆగమే.. పాత పద్ధతి వస్తే మళ్లీ దళారులదే రాజ్యం. పాస్‌బుక్‌లో కౌలుదారు పేరును చేర్చి రైతుతో సమానంగా హక్కులు కల్పిస్తామనడం విడ్డూరంగా ఉంది. గతంలో అయితే ఒకరి భూమి ఒకరికి చేసి డబ్బులు గుంజేటోళ్లు. అర్హులైన వారికి పథకాలు అందేది కాదు. ఎంతో మంది అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నరు. అవి ఇంకా మర్చిపోలేక పోతున్నం. మళ్లీ కాంగ్రెస్ వస్తే మన పరిస్థితి అంతే. కేసీఆర్ సారథ్యంలో రైతులు మంచిగ బతుకుతున్నరు. ఇంకేం కావాలి. మళ్లీ ఆయన్నే గెలిపించుకుంటం. బీఆర్ఎస్ సర్కారునే గెలిపిస్తం.

–యాట రామచంద్రయ్య, రైతు, కొన్నె



## తహసీల్దార్ ఆఫీసులో నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ..

నర్మెట. నవంబర్ 24 : ఎవరికైనా భూములు అమ్మినా, కొన్నా ధరణితో భూముల రిజిస్ట్రేషన్ పనులు క్షణాల్లో జరిగిపోతున్నాయి. వెంటనే భూమికి సంబంధించిన పత్రాలను ఇస్తున్నారు. ఈ పనులన్నీ మండలంలోని తహసీల్దార్ కార్యాలయాల్లోనే ఆయిపోతున్నాయి. ఇదివరకు మేము జనగామకు గానీ, చేర్యాలకు గానీ పోయి రిజిస్ట్రేషన్ చేసుకునేటోళ్లం. రిజిస్ట్రేషన్ అయిపోయిన తరువాత పాసుబుక్కులోకి రాయించుకునేందుకు ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ తిరిగి ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పుడు ఆ బాధ లేకుండా అన్నీ మా ముందటనే క్షణాల్లో జరిగిపోతున్నాయి. ధరణిని తీసేస్తే మాలాంటి రైతులు ఆగమైపోతరు. కాంగ్రెస్ నాయకుల మాటలను రైతులు నమ్మొద్దు. ధరణిని, కేసీఆర్ సారును మేమే కాపాడుకుంటం.

–భాషబోయిన సమ్మయ్య, రైతు, వెల్దండ, నర్మెట మండలం

## తెలంగాణలోనే రైతులకు మేలు జరిగింది..



కొడకండ్ల, నవంబర్ 24 : రైతు తన భూమిని కౌలుకిస్తే అనుభవదారు కాలంలో కౌలు రైతు పేరు వచ్చేది. దీంతో పన్నెండేండ్లు ఆ రైతు కౌలు చేస్తే అనుభవదారు కాలంలో ఉన్నట్లయితే ఆయనకు హక్కులు వచ్చి భూమిని పట్టా చేయించేకునే అవకాశం ఉండేది. కానీ ధరణీ వచ్చాక అనుభవదారు కాలం తీసేశారు. దీంతో పట్టాదారు పొలాన్ని కౌలుదారు, వేరే వాళ్లు పట్టా చేసుకోవడానికి ఉండదు. పట్టాదారు వ్యాపార, ఉద్యోగాల కోసం దూర ప్రాంతల్లో ఉన్నా వారి భూమి భద్రంగా ఉండేందుకు ధరణి వచ్చింది. ఇది వచ్చాక భూ తగాదాలు లేవు. గతంలో ఊకే నా పొలం వేరే వాళ్ల పేర చేసింద్రు. ఇప్పుడు పైరవీకారులు పట్టాదారు ప్రమేయం లేకుండా భూములు మాయం చేయడానికి ఆస్కారం లేకుండా పోయింది. రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే పాసుబుక్కును పొందొచ్చు ధరణికి ముందు ఓసారి రిజిస్ట్రేషన్, ఓసారి మ్యుటేషన్ జరిగేది.

–సోమారపు ఐలయ్య, రంగాపురం, కొడకండ్ల